కష్టాలు తొలగాలంటే.. 'కారు'కు ఓటేయ్యాలి

మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్

కల్వరాల్ పెద్ద చెరువులో ప్రచారం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

రామారెడ్డి, మే 9: కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన కష్టాలు పోవాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఓటర్లకు పిలుపునిచ్చారు. కల్వరాల్ పెద్ద చెరువులో ఉపాధి హామీ పనులు చేస్తున్న కల్వరాల్, పద్మాజీవాడి కూలీల వద్దకు ఆయన గురువారం వెళ్లి మాట్లాడారు. గాలి అనిల్‌కుమార్‌ను జహీరాబాద్ ఎంపీగా గెలిపిస్తే కష్టాలన్నీ తొలిగిపోతాయని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పేదలను కొట్టి పెద్దలకు పంచిపెడుతున్నదని విమర్శించారు. ప్రచారంలో మాజీ ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ పడిగెల రాజేశ్వర్‌రావు, మండల కో-ఆప్షన్ సభ్యుడు మొయినుద్దీన్, నాయకులు సాయాగౌడ్, భాస్కర్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

లింగంపేట మండలం పోల్కంపేట్ తండాలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేశ్

పెద్దకొడప్‌గల్ మండలం విఠల్‌వాడి గ్రామంలో

జహీరాబాద్ గడ్డపై రెపరెపలాడేది

గులాబీ జెండానే..

- బీఆర్ఎస్ శ్రేణుల ధీమా
- గ్రామాల్లో కొనసాగుతున్న ఎన్నికల ప్రచారం

ఎల్లారెడ్డి రూరల్/ పెద్దకొడప్‌గల్/ రామారెడ్డి/ మద్నూర్/ గాంధారి/బాన్సువాడ రూరల్/బాన్సువాడటౌన్/ మాచారెడ్డి, మే 9 : జహీరాబాద్ గడ్డపై రెపరెపలాడేది గులాబీ జెండానే అని బీఆర్ఎస్ నాయకులు ధీమా వ్యక్తంచేస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలకు సమీపం దగ్గరపడడంతో గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. లింగంపేట మండలంలోని పోల్కంపేట్, పోల్కంపేట్ తండాల్లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దివిటి రమేశ్ ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. నమూనా బ్యాలెట్‌తో కారు గుర్తును చూపిస్తూ గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పోల్కంపేట్ గ్రామశాఖ అధ్యక్షుడు రమేశ్, ఏఎంసీ డైరెక్టర్ రాజశేఖర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నరేశ్ గౌడ్, నాయకులు హరికృష్ణ, సత్యం, సంజీవులు, విఠల్, పీర్‌సింగ్, వెంకటి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ మోసపూరిత మాటలు నమ్మొద్దని పెద్దకొడప్‌గల్ ఎంపీపీ ప్రతాప్‌రెడ్డి ఓటర్లకు సూచించారు. మండలంలోని విఠల్‌వాడి, బాబుల్‌గావ్ తదితర గ్రామాల్లో ఆయన స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం చేశారు. గాలి అనిల్‌కుమార్‌ను జహీరాబాద్ ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ హన్మంత్‌రెడ్డి, నాయకులు మహమూద్, గొర్రె శంకర్, చందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి మండలంలోని మద్దికుంట గ్రామంలో ఎంపీపీ నారెడ్డి దశరథ్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు. కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాంరెడ్డి, ఎంపీటీసీ రాజేందర్, బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు శంకర్, యూత్ అధ్యక్షుడు నరేశ్, నాయకులు లబ్బరి లింగం, రాజుగౌడ్, మల్లేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని ఆ పార్టీ మద్నూర్ మండల నాయకులు అన్నారు. మద్నూర్‌లో వారు ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేసి గాలి అనిల్‌కుమార్‌ను గెలిపించాలని కోరారు. ప్రచారంలో మాజీ సర్పంచ్ దరాస్ సురేశ్, సొసైటీ మాజీ చైర్మన్ పాకల విజయ్‌కుమార్, నాయకులు కంచిన్ హన్మాండ్లు, తూము హన్మాండ్లు, దేవీదాస్, నాగేశ్, రవి, సాయి, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారి మండలంలో నిర్వహించిన ప్రచారంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రెడ్డి రాజు, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ముస్తఫా, కొమ్ముల రమేశ్, నాగ్లూర్ మల్లేశ్, జింగురు సురేశ్, దొల్లు సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ మండలంలోని సోమేశ్వర్, బోర్లం, ఇబ్రహీంపేట్, దేశాయిపేట్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమేశ్వర్ గ్రామంలో రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి స్థానిక నాయకులతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోహన్ నాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ నెర్రె నర్సింహులు, మాజీ సర్పంచులు నారాయణరెడ్డి, శ్రావణ్‌కుమార్, నాయకులు నారాయణరెడ్డి, రాజేశ్వర్‌గౌడ్, మలేశం, మొగులయ్య, గోపన్‌పల్లి సాయిలు, సాయిలు యాదవ్, పర్వంరెడ్డి, ప్రశాంత్‌కుమార్, సయ్యద్ జలీల్, మన్నెచిన్న సాయిలు, సత్యం, హన్మాండ్లు తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలోని 6, 7వ వార్డుల్లో డీసీసీబీ మాజీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి సతీమణి సోనీరెడ్డి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ బాన్సువాడ పట్టణం మహిళా అధ్యక్షురాలు అనిత, కార్యదర్శి ప్రతిమారెడ్డి తదితరులు పాల్గొన్నారు. బాన్సువాడలోని 15వ వార్డులో మున్సిపల్ చైర్మన్ గంగాధర్ ఇంటింటికీ తిరిగి ప్రచారం చేశారు. 3వ వార్డులో సీనియర్ నాయకులు ఎజాస్ ప్రచారం నిర్వహించారు. మాచారెడ్డి మండలంలోని అక్కాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు బాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడలో ప్రచారం చేస్తున్న డీసీసీబీ మాజీ వైర్మన్ భాస్కర్‌రెడ్డి సతీమణి సోనీరెడ్డి

రామారెడ్డి మండలం మద్దికుంటలో..

సోమేశ్వర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి

గుర్తింపులేని పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించొద్దు

కామారెడ్డి/కామారెడ్డి రూరల్, మే 9 : కామారెడ్డి పట్టణంలోని గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించొద్దని మండల విద్యాధికారి ఎల్లయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలో ఉన్న కొన్ని ప్రైవేట్ పాఠశాలలకు ప్రభుత్వ అనుమతి లేదని తెలిపారు. ఈ పాఠశాలల్లో చేర్పిస్తే తాము బాధ్యులము కాదని పిల్లల తల్లిదండ్రులు గమనించాలని సూచించారు.

సాందీపని కళాశాల వార్షికోత్సవం

మాట్లాడుతున్న టీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి

కామారెడ్డి, మే 9 : జిల్లా కేంద్రంలోని సాందీపని డిగ్రీ కళాశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి హాజరై మాట్లాడుతూ.. ఆధునిక సమాజంలో విద్యార్థులకు ఉండాల్సిన విలువల గురించి వివరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ హరిస్మరణ్ రెడ్డి, ప్రిన్సిపాల్ సాయిబాబు, అకాడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

బీబీపేట్, మే 9 : మండలంలోని తుజాల్‌పూర్ గ్రామ శివారులో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారని ఎస్సై ప్రభాకర్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ గ్రామానికి చెందిన పంచాక్షరీ శ్రీనివాస్(50) తన బైక్‌పై తుజాల్‌పూర్ గ్రామానికి వెళ్తున్నాడు. తుజాల్‌పూర్ గ్రామ శివారులో అదే గ్రామానికి చెందిన గోప వివేక్ అనే వ్యక్తి తన ట్రాక్టర్‌ను బీటీ రోడ్డుపై ఉంచి వడ్ల నింపుతున్నాడు. అదే సమయంలో పంచాక్షరీ శ్రీనివాస్ బైక్ అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొన్నాడు. తలకు బలమైన గాయాలు కావడంతో మృతి చెందాడు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వర్షానికి తడిసిన ధాన్యం

కామారెడ్డి రూరల్, మే 9 : కామారెడ్డి మండలం ఉగ్రవాయి గ్రామంలో బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఓ రైస్‌మిల్ రేకుల షెడ్డు ఎగిరిపోయింది. అందులో నిల్వ ఉంచిన బియ్యం పూర్తిగా తడిసిపోయాయి.

మహిళ అదృశ్యం

కామారెడ్డి, మే 9 : జిల్లా కేంద్రంలోని గాజుల గల్లీకి చెందిన గోజారి సంగీత ఈ నెల 8వ తేదీ బుధవారం ఉదయం ఎవరికీ చెప్పకుండా ఇంటిల్లో నుంచి ఎక్కడికో వెళ్లిపోయిందని పట్టణ సీఐ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. ఆమె కూతురు ఝాన్సీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈమె ఎడమ చేతిపై బుచ్చవ్వ అనే పచ్చబొట్టు కూడా ఉందని తెలిపారు. ఎవరికైనా కనిపిస్తే తెలిసిన వెంటనే కామారెడ్డి పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వగలరని తెలిపారు.

రాజ్యాంగాన్ని మార్చుతామనే పార్టీలకు బుద్ధిచెప్పాలి

గాంధారిలో మాట్లాడుతున్న రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు

- విలేకరుల సమావేశంలో భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ సభ్యులు

గాంధారి, మే 9: భారత రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లను తొలగిస్తామంటున్న రాజకీయ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలని భారత రాజ్యాంగ పరిరక్షణ కమిటీ(తెలంగాణ) సభ్యులు అన్నారు. గాంధారిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో న్యాయం జరగాలనే ఉద్దేశంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగ్యంలో రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. కొన్ని పార్టీలు స్వార్థ రాజకీయాల కోసం రాజ్యాంగాన్ని మారుస్తామని అంటున్నాయని విమర్శించారు. రాజ్యాంగాన్ని మారిస్తే బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని వారు ఆవేదన వ్యక్తంచేశారు. అలాంటి పార్టీలకు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. సమావేశంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు గంగారాం, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు శివరాములు, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సురేశ్, భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి విఠల్, ఆర్యక్షత్రీయ సంఘం రాష్ట్ర బాధ్యుడు మధుసూదన్‌రావు, గాంధారి సింగిల్ విండో చైర్మన్ పెద్దబూరి సాయికుమార్, గాంధారి మాజీ సర్పంచ్ మమ్మాయి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, **ANKAM BHAGYA LAXMI** (Old Name) W/o. **ANKAM NARAHARI,** H.No.3-21, Vill: Yanampally, Mdl: Dichpally, Nizamabad. T.S. 503175, Changed My Name as **ANKAM LATHA** (New Name)

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న ఐఎస్ఆర్డీ సంస్థ బాధ్యులు

గాంధారి, మే 9: మండలంలోని పొతంగల్ కుర్దు గ్రామంలో ఇన్‌స్పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్‌మెంట్(ఐఎస్ఆర్డీ) స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై ఉపాధి హామీ కూలీలకు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఐఎస్ఆర్డీ సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాజ్యాంగం కల్పించిన ఓటును ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఐఎస్ఆర్డీ సిబ్బంది శివాజీరావు, ఈజీఎస్ కూలీలు పాల్గొన్నారు.

నేడు బసవేశ్వర జయంతి

డోంగ్లీ, మే 9: మహాత్మా బసవేశ్వర జయంతిని డోంగ్లీలో శుక్రవారం నిర్వహించనున్నట్లు సార్వజనిక్ బసవేశ్వర జయంతి ఉత్సవ కమిటీ బాధ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సమాజ ప్రబోధకుడు విఠల్‌రావు తాక్‌బిడే ప్రవచనాలు ఉంటాయని పేర్కొన్నారు. బసవేశ్వరుడి అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నిర్వహణలో నిర్లక్ష్యం..

ఎండుతున్న 'హరితం'

హరితహారం మొక్కలకు రక్షణ కరువు

భానుడి ప్రతాపానికి ఎండిపోతున్న మొక్కలు

పూర్తిగా ఎండిపోయిన మొక్కలు

డోంగ్లీ, మే 9: రాష్ట్రాన్ని హరిత తెలంగాణగా మార్చాలనే ఉద్దేశంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సీఎం కేసీఆర్ హరితహారం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటుచేసి మొక్కలను పెంచారు. వాటిని ప్రతి వానకాలంలో గ్రామ రహదారికి ఇరువైపులా, ప్రభుత్వ ఖాళీ ప్రదేశాల్లో నాటారు. మొక్కలకు రక్షణ కవచాలను ఏర్పాటు చేసి పశువులు మేయకుండా కాపాడారు. ఎండాకాలంలో నీరుపోసి రక్షించడంతో అవి ఏపుగా పెరిగాయి. రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కలు ఆహ్లాదాన్ని పంచుతూ.. చూపురులను ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం వాటి నిర్వహణ సరిగా లేకపోవడంతో ఎండిపోతున్నాయి.

డోంగ్లీ మండలంలోని బిచ్కుంద - కుర్లా - మేనూర్ రోడ్డుకు ఇరువైపులా నాటిన మొక్కల్లో ప్రస్తుతం 50శాతం వరకు ఎండిపోయాయి. ఎండాకాలంలో క్రమం తప్పకుండా నీరు పడుతూ వాటి రక్షణకు చర్యలు తీసుకోవాల్సిన అధికారులు అదేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. దీంతో అవి ఎండిపోతున్నాయి. పక్కన పెరిగిన పిచ్చి చెట్లు హరితహారం మొక్కలు కనిపించకుండా చేస్తున్నాయి. అధికారులు, పంచాయతీ సిబ్బంది పర్యవేక్షణ లోపంతో మొక్కలు కనుమరుగవుతున్నాయి.

మొక్కల రక్షణకు చర్యలు తీసుకోవాలి..

అధికారులు మొక్కల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా మొక్కలకు ప్రతి రోజూ నీరు అందించాలన్నారు. మొక్కలకు ట్రీ గార్డులను ఏర్పాటు చేసి పశువుల నుంచి కాపాడాలని కోరుతున్నారు. మొక్కల పక్కన ఉన్న చెత్తా చెదారాన్ని, పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. గ్రామాల్లో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడేందుకు కృషి చేయాలని కోరుతున్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

గాంధారి, మే 9: పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా మండలంలోని నేరల్ తండా, నేరల్, చద్మల్, చద్మల్ తండాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను తహసీల్దార్ సతీశ్‌రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వర్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా వెలుతురు సరిగా వచ్చే విధంగా చూడాలని స్థానిక సిబ్బందికి సూచించారు. దివ్యాంగుల కోసం ఏర్పాటుచేసిన ర్యాంప్‌ను పరిశీలించారు. వారివెంట ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

అంకిత భావంతో పని చేయాలి

నిశ్శబ్ద కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, ఎస్పీ

కామారెడ్డి, మే 9 : ఎన్నికలు శాంతియుత వాతావరణంలో పారదర్శకంగా జరిగేలా సంబంధిత విభాగాల అధికారులు ఇంటలిజెన్స్ బృందాలు నిఘా కొనసాగిస్తూ అంకిత భావంతో పని చేయాలని ఎన్నికల సాధారణ పరిశీలకుడు గోపాల్ జీ తివారి, వ్యయ పరిశీలకుడు మోతీలాల్ పెటే, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిశ్శబ్ద కాలంలో పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. పోలింగ్‌కు 72 గంటలు, 48 గంటల ముందు అత్యంత కీలకమైన నిశ్శబ్ద కాలంలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై అధికారులకు దిశా నిర్దేశం చేశామని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ ఎన్నికల పరిశీలకులకు తెలిపారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ నుంచి ఎన్నికల సాధారణ పరిశీలకులు గోపాల్ జీ తివారీ, ఎన్నికల వ్యయ పరిశీలకుడు మోతీలాల్ పెటే, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిశ్శబ్ద కాలంలో పాటించాల్సిన నిబంధనల గురించి వివరించారు. మూడు రోజులు అత్యంత కీలకమని అన్నారు. సహాయ రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారులు, ఆబ్కారీ, వాణిజ్య, ఆదాయ పన్ను శాఖ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బృందాలు, పోలీసులు, వ్యయ నియంత్రణ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. 48 గంటల సైలెన్స్ పీరియడ్‌లో సభలు, సమావేశాలు నిర్వహించరాదని అన్నారు. జిల్లాయేతర వ్యక్తులు ఎవరు కూడా ఉండరాదని, కల్యాణ మండపాలు, హోటళ్లు, లాడ్జీలను తనిఖీ చేయాలని, అంతర్ రాష్ట్ర జిల్లా సరిహద్దు చెక్‌పోస్టుల మీదుగా డబ్బు, మద్యం, బహుమతులు రవాణాపై గట్టి నిఘా పెట్టాలని చెప్పారు. కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ మాట్లాడుతూ.. వేసవి దృష్ట్యా అన్ని పోలింగ్ కేంద్రాల్లో విద్యుత్, ఫర్నిచర్, తాగునీరు, షామియానా, వీల్ ఛైర్, ఫస్ట్ ఎయిడ్ వంటి కనీస వసతులు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 11న పోలింగ్ సిబ్బంది మూడో విడుత ర్యాండమైజేషన్ చేస్తున్నామని తెలిపారు. సిబ్బందిని, ఈవీఎంలను తరలించేందుకు అవసరమైన వాహనాలు సమకూర్చుకున్నామని తెలిపారు. ఎన్నికలు ముగిసే వరకు 144 సెక్షన్ అమలు చేయనున్నామని తెలిపారు. జిల్లా ఎస్పీ సింధుశర్మ మాట్లాడుతూ.. సరిహద్దు చెక్ పోస్టుల వద్ద గట్టి నిఘా పెట్టామని, ఇప్పటి వరకు 196 కేసులు నమోదు చేశామని తెలిపారు. సమావేశంలో నోడల్ అధికారి వరదారెడ్డి, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, ఎలక్షన్ విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన -తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది.
దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటి నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/ హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను '' ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రికోర్స్ పద్ధతి లేని విధంగా'' తేది: **20-మే-2024న మ. 12.30 గం. నుండి మ. 3.30 గం.** మధ్య (ఇ-వేలం సమయం) ఇ-వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది.
రుణగ్రహీతలు & బకాయి మొత్తం వివరాలు:

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	నిజామాబాద్	xxxxxxxxxxxx8755	కందూరి గాయత్రి	132909	28-ఫిబ్రవరి-24	37.8	34
2	ఆర్మూర్NIZA TG	xxxxxxxxxxxx3605	చింతకుంట మౌనిక	83552	15-మార్చి-24	21.9	20.2
3	కామారెడ్డి	xxxxxxxxxxxx7856	మంచాల నారాయణ	121725	15-మార్చి-24	30.6	29.5
4	కామారెడ్డి	xxxxxxxxxxxx9331	లింగం శ్రీరామ్	79172	01-ఫిబ్రవరి-24	19.7	19

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అధారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండర్ యొక్క వెబ్‌సైట్)లో **మ. 12.30 గం. నుండి మ.3.30 గం.** మధ్య(సమయం) నిర్వహించబడును. సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను. **అభీకృత అభికారి,యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్**

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న కార్యదర్శి మౌనిక

రామారెడ్డి/రాజంపేట్, మే 9: రామారెడ్డి మండలంలోని పోసానిపేట్ గ్రామంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శి మౌనిక గురువారం ప్రారంభించారు. గ్రామానికి చెందిన గండ్ర నర్సింహులు తన తల్లి జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటలో బస్టాండ్ వద్ద ఉన్న ప్రధాన చౌర స్తాలో కొప్పుల నరేశ్ ఆధ్వర్యం లో డాక్టర్ ఇట్టం సిద్ధిరాములు గురువారం చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు.